# నేరము శిక్ష

**చెన్నయ్ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ పరశురాం జైల్ ఆవరణ అంతా కలియదిరిగాడు. అంతా సవ్యంగా ఉన్నట్లు నిర్ధారించుకున్న తర్వాతే డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి సిద్ధమయ్యాడు.**

**చివరగా కరడుగట్టిన ఖైదీ రాందాస్‌ను ఉంచిన సెల్‌ను మరోసారి క్షుణ్ణంగా పరీక్షించి జీపు ఎక్కి బయలుదేరాడు.**

# జైలర్

**– ఆదిత్య**

ఈ మధ్యే జరిగిన సిటీబ్యాంక్ దోపిడీలో ప్రధాన నిందితుడు రాందాస్. సుమారు ముప్పై కోట్లు దోచుకోవడం జరిగింది.

'టైగర్ టీం' ముఠా నాయకుడు రాందాస్. టీంలో సభ్యులంతా పారిపోగా , రాందాస్ మాత్రం పోలీసులకు చిక్కిపోయాడు. అయితే'టైగర్ టీం' సభ్యులు ఏక్షణాన్నైనా తమ నాయకుణ్ణి జైలు నుండి విడిపించడానికి దాడిచేసే అవకాశం ఉందని సెక్యూరిటీ రెట్టింపు చేసారు. అడుగడుగున సి.సి.కెమెరాలు, స్పెషల్ ఫోర్సును సిద్ధంగా ఉంచారు.

జైలు నిర్వహణలో ఎంతో అనుభవం గడించిన ఆఫీసర్ పరశురాం. అందుకే ఖైదీ రాందాస్ బాధ్యతను అతనికి అప్పగించారు.

రాత్రి బాగా పొద్దుపోయి ఉండడం వల్ల రోడ్ల మీద రద్దీ ఎక్కువగా లేదు. పరుశురాం జీపు వేగంగా నడుపుతున్నాడు. రోడ్డు మలుపు తిరుగుతుంటే బస్టాండులో ఓ అమ్మాయి లిఫ్ట్ కోసం చెయ్యి ఊపడం కనిపించింది.

ఆ రాత్రివేళ రోడ్డు మీద ఒంటరిగా ఉన్న ఆ అమ్మాయిని చూస్తూనే జాలిగా జీపు ఆపు చేసాడు పరశురాం.

రెండు పదుల వయసున్న అమ్మాయి నవ్వుతూ జీపు ఎక్కి''థ్యాంక్యూ!సార్'' అంది.

''ఏమ్మా... ఇంత రాత్రివేళ... ఒంటరిగా నిల్చున్నావేంటి...'' అడిగాడు పరశురాం

''ఏం చెయ్యమంటారు సారు...చేసే ఉద్యోగం అలాంటిది...బస్సులు ఏవీ రావట్లేదు''

''ఇంతకీ నీ పేరేంటి...? నువ్వు చేసే ఉద్యోగం ఏమిటి?''

''సారీ సార్ నా పేరు సుకన్య...క్రైమ్ అండ్ డిటెక్టివ్ పత్రికలో రిపోర్టర్‌గా పని చేస్తున్నాను. ఓ కేసు స్టడీ చేస్తూ ఉండిపోవడంతో పొద్దుపోయింది సార్...'' అంటూ పరుశురాం వైపు తేరిపార చూసింది ఆయన యూనిఫాంపై పరశురాం అన్న పేరు చూస్తూనే ఆమె మొహం విప్పారింది.

''ఓహ్...సార్ ఐయామ్ వెరీ లక్కీ... మీ గురించి విన్నాను... కాని ఈ రోజు మిమ్మల్ని ఇలా కలుస్తానని కలలో కూడా ఊహించలేదు...''అంటూ తన చెయ్యి ముందుకు చాచి షేక్ హ్యాండ్ ఇచ్చింది.

ఓ పడుచుపిల్ల చొరవగా తనను పొగుడుతుంటే నడివయసులో ఉన్న పరశురాం గుండెలో గిలిగింతలు పెట్టినట్లయింది. గర్వంగా సుకన్య వైపు చూస్తూ ''ఇంతకీ నిన్నెక్కడ డ్రాప్ చేయమంటావు...?''

''రామపేట హై రోడ్డు దగ్గర...సార్ నాదో చిన్న కోరిక..''

''ఏమిటీ..''

''మీలాంటి పెద్దవాళ్ళను ఇంటర్వ్యూ చేసి మా మ్యాగ్జిన్‌లో ప్రచురించామంటే నాకు ప్రమోషన్ రావడం ఖాయం...ప్లీజ్ నాకొక్క అవకాశం ఇవ్వండి సార్...'' బ్రతిమాలుతున్నట్లుగా అడిగింది సుకన్య.

మనసులో చాలా సంతోషంగా వుంది పరుశురాంకి. పోటోలతో పాటు తన ఇంటర్వ్యూ పత్రికలో పడితే చూడాలనిపించింది.మనసులో భావాలేవో బయటపడనీయకుండా గుంభనంగా–''అదేమంత భాగ్యం... నువ్వెప్పుడైనా మా జైలుకు రావచ్చు...'' అంటూ తన విజిటింగ్ కార్డిచ్చాడు.

''థ్యాంక్యూ సార్! ఇక్కడ ఆపేయండి...'' అంటూ హైరోడ్ దగ్గర దిగిపోయింది సుకన్య.

★★★

పరశురాం తను బిజీగా ఉన్న వేళ సుకన్య ఫోన్ రిసీవ్ చేసుకున్నాడు. ''సార్ నేను సుకన్యను క్రైమ్ అండ్ డిటెక్టివ్ రిపోర్టర్‌ని గుర్తున్నానా..?''

''ఆ... ఆ... బాగా గుర్తున్నావు... ఏమిటీ

ఎప్పుడొస్తున్నావు ఇంటర్వ్యూకు....?''

''అదే గుర్తు చేయాలని ఫోన్ చేస్తున్నాను. రెండురోజుల తరువాత రాఖీ పండగొ స్తుంది. ఆ రోజు వస్తాను సార్. కొంత మంది స్కూలు పిల్లలను తీసుకొస్తాను, ఖైదీలకు రాఖీ కట్టించుకోవచ్చు...''

''గుడ్ ఐడియా...అలాగే చేద్దాం''

''సార్ ఓ చిన్న రిక్వెస్ట్..నాతోబాటు ఓ ఫోటో గ్రాఫర్, అతని అసిస్టెంట్ వస్తున్నారు... ఎనీ ఆబ్జెక్షన్స్...''

''నో..నో..నాటెట్ ఆల్ రెండు రోజుల తరువాత రాఖీపండగ రోజు వచ్చేయండి..''

''అలాగే...'' అంటూ ఫోన్ కట్ చేసింది సుకన్య.

★★★

జైలు ఆవరణ అంతా హడావిడిగా ఉంది. చిన్నపిల్లలు చేతుల్లో రాఖీలతో, రోజాపువ్వులతో కలియ తిరుగుతున్నారు.

కరడుగట్టిన ఖైదీలకు చిన్నారులు రాఖీలు కడుతుంటే చూస్తున్న వాళ్ళ కళ్ళు చెమర్చాయి. ఖైదీల గుండెలు కూడా ద్రవించాయి.పరశురాం ఛాంబర్‌లో సుకన్య అతన్ని ఇంటర్వ్యూ చేస్తోంది.

తను చేసిన సాహసాలను కథలు, కథలుగా చెబుతున్నాడు. సుకన్య అతను చెబుతున్నదంతా ఓపిగ్గా వింటూ జాగ్రత్తగా నోట్ చేసుకుంటూంది.

వెంట ఉన్న ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీసు కుంటున్నారు.

''ఎంతో మంది టెర్రరిస్టులు ఈ జైల్లో ఉంటారు. వాళ్ళు పారిపోవాలన్న ప్రయత్నాలను వమ్ముచేసా ను. కొన్ని సార్లు ప్రత్యక్షంగా వాళ్ళదాడిని ఎదుర్కొ న్నాను. అంతే కాదు నిర్దాక్షిణ్యంగా షూట్ చేస్తా ను'' అంటూ గర్వంగా మీసాలు మెలేసాడు జైలర్ పరశురాం.

''ఓ...యు... ఆర్ గ్రేట్...''సుకన్య పొగడగానే మరో అడుగు ముందుకేస్తూ''రండి ఈ జైల్లోని ప్రత్యేకతలన్నీ చూపిస్తాను'' అంటూ సుకన్య బృందానికి తను దగ్గరుండి జైలు అంతా తిప్పి చూపిస్తున్నాడు.

ఈలోగా సుకన్య తనవెంట తీసుకొచ్చిన స్కూలు పిల్లలతో ఖైదీలకు స్వీట్స్ పంచిపెడుతోంది.

రాందాస్ సెల్ దగ్గరకు రాగానే అందరిని జాగ్రత్త అని హెచ్చరించాడు పరశురాం.''వాడో రాక్షసుడు మీరు గాని, పిల్లలు గాని వాడి దగ్గరకు వెళ్ళకండి... ఆ స్వీట్స్ ఇలా ఇవ్వండి నే ఇస్తా...'' అంటూ స్వీట్ ప్యాకెట్ రాందాస్‌కు అందించాడు.

రాందాస్ కోపంగా ఆ పాకెట్ అందుకొని సెల్‌లో ఓ మూలకు ఆ స్వీట్‌ప్యాకెట్ విసిరేసాడు. ''మూర్ఖుడు...''అంటూ అక్కడినుండి బయలుదే రాడు జైలర్ పరశురాం. సుకన్య, పిల్లలు భయం భయంగా అక్కడినుండి వెళ్ళిపోయారు.

''థ్యాంక్యూ సార్...'' అంటూ తృప్తిగా బయలు దేరింది సుకన్య. ''సుకన్య ఈ ఇంటర్వ్యూ మీ పత్రికలో ఎప్పుడు పడుతోంది?''

''వచ్చే సంచికలో... అన్నట్టు మీకో సర్‌ప్రైజ్...'' ఊరిస్తూ అంది సుకన్య.


''ఏమిటది?''

''వచ్చే సంచిక కవర్ పేజీపై మీదే ముఖ చిత్రం...''

''ఆc..'' పరశురాం మొహం బెలూన్‌లా ఉబ్బి పోయింది.

★★★

అర్ధరాత్రి వేళ సిటీ హాస్పిటల్ మార్చురీ ముందు నలుగురు నిల్చుని ఉన్నారు. వార్డుబాయ్ మున్నా మార్చురీ తలుపు తెరచి-''రండి...''





## అమ్మ ప్రేమ

'ఆజా నాచ్‌లె' చిత్రం ఇచ్చిన షాక్ నించి మాధురీ ఇంకా తేరుకున్నట్టు లేదు. తల్లిగా పిల్లల బాగోగులు చూసుకోవడమే మంచిదని ఇప్పుడామె భావిస్తోంది. అందుకేనేమో పిల్లలకి స్పానిష్ నేర్పిస్తోంది. స్కూల్‌కి తీస్కెళ్ళడం, వారిని మళ్ళీ స్పానిష్ క్లాస్‌లకి పంపడం ఇప్పుడామె దినచర్యగా మారిపోయింది. దీనికితోడు కొత్త ఇంటి అలంకరణతో మాధురీ క్షణం కూడా తీరిక లేకుండా ఉంటోంది. పిల్లల కిష్టమైనవి వండించడం ఈమెకిప్పుడు చాలా సంతృప్తినిస్తోంది. రీల్ లైఫ్ కన్నా రియల్ లైఫ్ మిన్న అంటోంది.

అన్నాడు

ఆ నలుగురు అక్కడున్న అనాథ శవాల్ని పరిశీలించి తమకు కావలసిన ఓ శవాన్ని ఎంచుకున్నారు. ఆ నలుగురూ 'టైగర్ టీం సభ్యులు'. "పది వేలవుద్ది" అన్నాడు మున్నా వాళ్ళెవరో తెలియకుండానే. "ఇరవై తీసుకో... కాని మాకో పని చేసిపెట్టాలి?"

"ఏమిటది?" అడిగాడు మున్నా. మున్నా ఏం చేయాలో చెప్పారు. అది వింటూనే "అమ్మో చాలా రిస్క్...." అంటూ అడ్డంగా తలూపాడు.

ఇటు చూడు అంటూ మరో మూడు వందల నోట్ల కట్టలు అతని ముందు విసిరేసారు. "అలాగే.." తలూపాడు మున్నా.

★★★

అర్ధరాత్రి వేళ రాందాస్ భళ్ళు భళ్ళున వాంతి చేసుకొని కళ్ళు తిరిగి నేలకొరిగాడు. వెంటనే జైలు సిబ్బంది ఆ విషయం పరశురాంకు తెలియజేసారు.

"వాణ్ణి వెంటనే ఆసుపత్రికి తరలించండి. వాడు చచ్చాడంటే మనం రోడ్డున పడుతాం. అంబులెన్స్ పిలిపించండి" ఆర్డర్ జారీ చేసాడు.

నిమిషాల్లో అంబులెన్స్‌రావడం, రాందాస్‌ను అందులోకి చేర్పించడం చకాచక జరిగిపోయాయి.

★★★

మర్నాడు ఉదయం అన్ని పత్రికల్లో పతాక శీర్షికగా "ఖైదీ రాందాస్ మృతి...అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్తుంటే లారీ ఢీకొట్టడంతో అంబులెన్స్ నుజ్జునుజ్జయి డ్రైవర్ మున్నాతో బాటు రాందాస్ కూడా మృతిచెందాడు" అని ప్రచురించారు.

యాక్సిడెంట్ జరిగిన చోట పోలీసులతో బాటు జైలర్ పరశురాం కూడా ఉన్నాడు. మున్నా శవాన్ని సిటీ హాస్పిటల్ సిబ్బంది గుర్తించారు. రాందాస్ శవం గుర్తుపట్టలేనంతగా ఛిద్రమై వుంది. శవాన్ని పోస్టుమార్టం కై పంపించారు.

క్రైమ్ అండ్ డిటెక్టివ్ రిపోర్టర్ సుకన్య బృందం వచ్చివెళ్ళిన కొన్ని గంటలకే ఈ సంఘటన చోటు చేసుకోవడంతో అనేక అనుమానాలకు దారి తీసింది.

పోలీస్ డిపార్టమెంట్ ఈ సంఘటన నిజానిజాలు తేల్చడానికి కణ్ణన్‌ని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించింది.

కణ్ణన్ క్రైమ్ అండ్ డిటెక్టివ్ పత్రిక గురించి ఆరా తీసాడు. చెన్నైలో అసలు అలాంటి పత్రిక ఏదీ లేదని తెలిసింది. ఆ విషయం వింటూనే పరశురాం నెత్తిన పిడుగుపడ్డట్టు ఫీలయ్యాడు.

ఆఫీసర్ కణ్ణన్ వెంటనే ఖైదీ రాందాస్ ఫైల్ తెప్పించి చూసాడు. రాందాస్'టైగర్ టీం' నాయకుడు, అతని జీవితం అంతా నేరాల మయం, కుడి కాలి మీద బుల్లెట్ గాయం, ఎడమ చేతికి ఆరు వేళ్ళు ఉంటాయి.

హాస్పిటల్‌లో ఉన్న రాందాస్ శవాన్ని పరిశీలించారు. ఎడమచేతికి ఐదు వేళ్ళే ఉన్నాయి. కాలి మీద ఎలాంటి గాయం లేదు. అంబులెన్స్ డ్రైవర్ మున్నా కుటుంబ సభ్యులు ముందురోజు రాత్రే యాభైవేల రూపాయలు ఇంట్లో ఉంచాడని చెప్పారు.

కణ్ణన్‌కు చాలావరకూ విషయం అర్థమయింది. ఖైదీ రాందాస్‌ని విడిపించడానికి'టైగర్ టీం' మనుషులు మున్నాను పావుగా వాడుకున్నారు. అతనికి డబ్బిచ్చి ఓ అనాథ శవాన్ని కొనడమే కాదు, హాస్పిటల్ అంబులెన్స్‌ను కూడా అతనే డ్రైవ్ చేసి తీసుకొచ్చేలా చేసారు.

తమ పథకంలో భాగంగా రిపోర్టర్ పేరున జైలుకు చేరుకున్న సుకన్య స్వీట్‌లో టాబ్లెట్ ఉంచి, రాందాస్‌కు చేరేలా చేసింది. ఆ టాబ్లెట్ వేసుకున్న రాందాస్ అస్వస్థతకు గురయ్యాడు. సిద్ధంగా వున్న అంబులెన్స్ జైలుకు చేరింది.

అందులో అప్పటికే రాందాస్ అంతే ఒడ్డు పొడుగున్న అనాథ శవాన్ని ఉంచారు. కొంత దూరం రాగానే రాందాస్‌తో సహా టీం సభ్యులంతా అంబులెన్స్ దిగి వేరే కారులో కూర్చున్నారు.

అంబులెన్స్‌ను మరో లారీతో దారుణంగా యాక్సిడెంట్‌కు గురిచేసారు. పాపం మున్నా బలయ్యాడు. ఇన్ని అనర్థాలకు మూలం పరశురాం కీర్తి కండూతి. జైలర్ పరశురాంను సస్పెన్షన్‌లో ఉంచారు.

మళ్ళీ ఖైదీ కోసం వేట ప్రారంభమయ్యింది.

★